LAKSHMI GANPATHI - VANGALA KUMAR SWAMY
GK MEDIA

తాజా సినిమా
తెలుగు సినిమా నేస్తం

ఎడిటర్ & పబ్లిషర్ : వంగాల కుమారస్వామి | 9963444643 | www. tazacinema.in | e-mail:tazacinema22@gmail.com | ఆదివారం, 08.03.2026

మెగాస్టార్ కి ఎన్టీఆర్ జాతీయ చలనచిత్ర పురస్కారం

2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు పురస్కారాన్ని మెగాస్టార్ చిరంజీవి గారికి ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాన్ని తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన గద్దర్ అవార్డులలో భాగంగా ప్రకటించింది. భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ గౌరవంతో సత్కరిస్తున్నారు. తెలుగు కమర్షియల్ సినిమాకు కొత్త దిశ చూపించిన హీరోగా చిరంజీవి ప్రత్యేక గుర్తింపు పొందారు. తన అద్భుతమైన నటన, డ్యాన్స్, మాస్ అప్పీల్‌తో ఆయన తరతరాల ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఆయన సినీ వారసత్వం భారతీయ సినిమాపై గొప్ప ముద్ర వేసింది. ఈ అవార్డుకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ఇది దిగ్గజ కథానాయకుడు, మాజీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) పేరు మీద ఇవ్వబడుతుంది. భారతీయ సినిమాను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టిన వ్యక్తులను గౌరవించేందుకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. చిరంజీవి కెరీర్‌లో ఇది మరో గొప్ప ఘట్టం. 2024లో ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం లభించడంతో పాటు, నటుడిగా సాధించిన అద్భుత విజయాలకుగాను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు కూడా దక్కింది. చిన్న చిన్న పాత్రలతో మొదలైన చిరంజీవి ప్రయాణం భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన నటుల్లో ఒకరిగా ఎదిగే వరకు అద్భుతంగా సాగుతోంది. ఆయన ప్రయాణం ఎంతోమంది కొత్త నటులు, దర్శకులకు ప్రేరణగా నిలుస్తోంది.

నాగ చైతన్య 'తండేల్' రెండు ప్రతిష్టాత్మక అవార్డులు



యువ సామ్రాట్ నాగ చైతన్య హీరోగా, చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన బ్లాక్‌బస్టర్ మూవీ 'తండేల్' గద్దర్ అవార్డ్స్ 2025లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకుంది. ఈ చిత్రంలో నాగ చైతన్య చేసిన అద్భుతమైన నటనకు బెస్ట్ యాక్టర్ అవార్డు లభించగా, అదే సమయంలో ఈ చిత్రం బెస్ట్ నేషనల్ ఇంటిగ్రేషన్ ఫిల్మ్ గా కూడా ఎంపికైంది. ఈ అరుదైన రెండు అవార్డులు నాగ చైతన్య నటనలోని బలాన్ని మాత్రమే కాకుండా, చిత్రానికి ఉన్న సామాజిక ప్రాధాన్యతను కూడా ప్రతిబింబిస్తుంది. విభిన్న పాత్రలను ఎంచుకుంటూ తనదైన ముద్ర వేసుకుంటున్న నాగ చైతన్య 'తండేల్'లో తన కెరీర్‌లోనే అత్యంత ప్రభావవంతమైన నటనను అందించారు. పాత్రలోని నిజాయితీ, సహజత్వాన్ని అద్భుతంగా చూపిస్తూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పించారు. నాగ చైతన్య తన నటనకు రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం ఇదే మొదటిసారి కావడం విశేషం. భారీ పోటీ మధ్య కూడా ఆయన నటన ప్రత్యేకంగా నిలిచి ఈ గౌరవాన్ని సాధించింది. సరైన కథ, డైరెక్షన్ ఉంటే గ్రామీణ నేపథ్యంలోని పాత్రల్లో కూడా అద్భుతంగా మెప్పించగల నటుడిగా నాగ చైతన్య మరోసారి నిరూపించారు. బెస్ట్ నేషనల్ ఇంటిగ్రేషన్ ఫిల్మ్ గా 'తండేల్' ఎంపిక కావడం కూడా చిత్రంలోని బలమైన సందేశాన్ని ప్రతిబింబిస్తోంది. ఐక్యత, మానవత్వం, సంస్కృతి వంటి అంశాలను స్పృశిస్తూ ప్రాంతీయ పరిమితులను దాటి ప్రేక్షకులతో అనుసంధానమయ్యే కథను ఈ సినిమా చెప్పింది. ముఖ్యంగా జాతీయ పతాకం, సంస్కృతిక మూలాలు వంటి అంశాలను చూపించిన తీరు ఈ పురస్కారానికి కారణమైంది.

'మృత్యుంజయ్' చూసిన వాళ్లంతా గొప్పగా ఉందని ప్రశంసిస్తున్నారు.. హీరో శ్రీ విష్ణు

కంటెంట్ కింగ్ శ్రీ విష్ణు హీరోగా హుస్సేన్ షా కిరణ్ తెరకెక్కించిన చిత్రం 'మృత్యుంజయ్'. ఈ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌ని లైట్ బాక్స్ మీడియా, పిక్చర్ పర్ఫెక్ట్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించారు. 'సామజవరగమన'తో బ్లాక్ బస్టర్ హిట్ పెయిర్‌గా నిలిచిన శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్ ఈ చిత్రంతో మరోసారి అలరించారు. మార్చి 6న ఈ మూవీ విడుదలైన ఈ మూవీ బ్లాక్ బస్టర్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే శనివారం నాడు చిత్రయూనిట్ థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్ లో.. శ్రీ విష్ణు మాట్లాడుతూ ..'సందీప్ గారు, పవన్ గారు, నేను కలిసి ఓ సినిమా చేయాలని అనుకున్నాం. ఆ టైంలో నాకు హుస్సేన్ షాని సందీప్ గారు పరిచయం చేశారు. కేవలం కంటెంట్‌తోనే సినిమాని తీయాలని సందీప్ గారు అనుకున్నారు. సెట్ లో రమ్య గారే ఎక్కువగా ఉండేవారు. ఆమె మా అందరినీ చక్కగా చూసుకున్నారు. చిన్నా గారు, సుదర్శన్, రచ్చ రవి, అయ్యప్పశర్మ గారు, రెబా గారు, పాప ఊహా ఇలా అందరూ అద్భుతంగా నటించారు. ఈ మూవీని ఆడియెన్స్ చాలా ఫ్రెష్‌గా ఫీల్ అవుతున్నారు. సాగర్ గారు మా అందరినీ చాలా కొత్తగా చూపించారు. హుస్సేన్ రైటింగ్, ట్విస్ట్‌లు అద్భుతంగా అనిపించాయి. కాళ భైరవ ఆర్ఆర్ చూసి నేను కూడా షాక్ అయ్యాను. ఆయన ఆర్ఆర్ వల్లే సినిమా స్థాయి పెరిగింది. ఈ చిత్రానికి ఆయనే నిజమైన హీరో. సినిమా చూసిన వాళ్లంతా గొప్పగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఇంకా చూడని వాళ్లంటే వెంటనే మా మూవీని చూడండి. తెలుగులో చాలా అరుదుగా వచ్చే థ్రిల్లర్‌లో ఇదొక మంచి సినిమా అవుతుంది. ఈ మంచి థ్రిల్లర్ అందరికీ నచ్చుతుంది తప్పకుండా చూడండి. ఇంకా మా మూవీని ఇలానే చూసి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

విక్రమ్ ఆన్ డ్యూటీ కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంది. : ఎంఎం కీరవాణి

బిగ్ బాస్ విన్నర్ నిఖిల్ మలియక్కల్ హీరోగా బ్రహ్మ రుద్ర దర్శకత్వంలో రూపొందిన క్రైమ్ థ్రిల్లర్ విక్రమ్ ఆన్ డ్యూటీ. జ్ఞాపిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ప్రవీణ, అనిల్ కడియాల నిర్మించారు. జియో హాట్‌స్టార్ లో స్ట్రీమ్ అవుతున్న ఈ సిరిస్ టాప్ వన్ లో ట్రెండ్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ కి ఆస్కార్ విజేత ఎం ఎం కీరవాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రెస్ మీట్ లో ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నా మిత్రులు అనిల్ గారు ప్రవీణ కోసం ఈ వేడుకకి రావడం జరిగింది. ఈ వెబ్ సిరీస్ లో కొన్ని గ్లింప్స్ చూశాను. హంట్ అనే యూనిట్ ద్వారా క్రైమ్ ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. హంట్ తో టాలెంట్ హంట్ జరగడం చాలా సంతోషాన్ని ఇస్తుంది. ఇండస్ట్రీకి చాలామంది కొత్త వాళ్ళు రావాలి. కొత్త మ్యూజిక్ డైరెక్టర్ సుహాస్ కి ఆల్ ది వెరీ బెస్ట్. తన మ్యూజిక్ బిట్స్ బావున్నాయి. ఇది ఆల్రెడీ నెంబర్ వన్ స్ట్రీమింగ్ లో ఉందని తెలిసింది. హాట్‌స్టార్ కి కంగ్రాజులేషన్స్ హర్ష గారు తన అనుభవాన్ని రంగరించి చేస్తున్నారు. చిన్నప్పుడు కొమ్మూరి సాంబశివరావు గారి డిటెక్టివ్ నవల చదివాను. అందులో డిటెక్టివ్ తన బ్రెయిన్ ఉపయోగించి కొన్ని నేరాలని పరిశోధిస్తుంటాడు. అలాగే మధుబాబు గారి నవలల్లో యాక్షన్ కూడా ఉంటుంది. ఈ సిరిస్ ఆ రెండూ ఉంటాయని ఆశిస్తున్నాను. చివరిగా ఒక హుక్ లైన్ ఇవ్వాలంటే.. విక్రమ్ ఆన్ డ్యూటీ బికాస్ ఆఫ్ హర్ష అఫ్ డ్యూటీ. అందరికి ఆల్ ద బెస్ట్.

తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ విజేతలకు ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు

గద్దర్ ఫిలిం అవార్డ్స్ కు సంబంధించిన 2025 సంవత్సరపు విజేతల జాబితా అధికారికంగా ప్రకటించబడింది. ప్రజాగాయకుడు గద్దర్ స్మారకార్థం తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా సినీ రంగంలో వివిధ విభాగాల్లో విజేతలుగా ఎన్నికయిన వారందరికీ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ శుభాకాంక్షలు. ముఖ్యంగా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ప్రభు గారికి ఉత్తమ పుస్తక రచయితగా గద్దర్ అవార్డుకు ఎన్నికవ్వడం ఫిలిం క్రిటిక్స్ సభ్యులతో పాటు ప్రతీ సినిమా జర్నలిస్ట్ గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తరుపున ప్రతీ విజేతకు హృదయపూర్వక అభినందనలు.

విజేతలైన

ఉత్తమ నటుడు నాగ చైతన్య (తండేల్)
ఉత్తమ నటి రష్మిక మందన్న (ది గర్ల్ ఫ్రెండ్)
ఉత్తమ చిత్రం రాజు వెడ్స్ రాంబాయి
ఉత్తమ ద్వితీయ చిత్రం దండోరా
ఉత్తమ తృతీయ చిత్రం ది ప్రీ వెడ్డింగ్ షో
నేషనల్ ఇంటిగ్రిటీ సినిమా తండేల్
ఉత్తమ పర్యావరణ చిత్రం ఇగ్వా
ఉత్తమ డెబ్యూ ఫీచర్ ఫిల్మ్ లిటిల్ హార్ట్స్
ఉత్తమ వినోదాత్మక చిత్రం సంక్రాంతికి వస్తున్నాం
ఉత్తమ సోషల్ మెసేజ్ చిత్రం కోర్టు
ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ మూవీ మిరాయ్
ఉత్తమ బాలల చిత్రం అనగనగనా
ఉత్తమ దర్శకుడు సాయిలు (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ డెబ్యూ దర్శకుడు సాయి మార్తాండ్ (లిటిల్ హార్ట్స్)
ఉత్తమ సహాయ నటుడు శివాజీ
ఉత్తమ సహాయ నటి భూమిక
ఉత్తమ సంగీత దర్శకుడు మార్క్ కె రాబిన్ (దండోరా)
ఉత్తమ నేపథ్య గాయకుడు అనురాగ్ కులకర్ణి(రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ నేపథ్య గాయని సాహితి చాగంటి (కన్నప్ప)
ఉత్తమ హాస్యనటుడు కృష్ణ తేజ (జిగ్రీస్)
ఉత్తమ బాలనటుడు రోహాన్ రాయ్ (ప్రీ వెడ్డింగ్ షో)
ఉత్తమ కథా రచయిత గుణశేఖర్ (యుఫోరియా)
ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ అనిల్ రావిపూడి
ఉత్తమ గేయ రచయిత నందకిశోర్ (కుబేర)
ఉత్తమ సినిమాటోగ్రాఫర్ కార్తిక్ ఘట్టమనేని (మిరాయ్)
ఉత్తమ ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ (మిరాయ్)
ఉత్తమ ఆడియోగ్రాఫర్ ఎం.ఆర్ రాధాకృష్ణన్ (కిష్కిందపురి)
ఉత్తమ కొరియోగ్రాఫర్ గిర గిర గిర (ఛాంపియన్)
ఉత్తమ ఆర్ట్ డైరక్టర్ తోట తరణి (ఛాంపియన్)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్ చంద్రకాంత్ (ఛాంపియన్)
ఉత్తమ స్పెషల్ జ్యూరీ ఫిల్మ్ 23
ఉత్తమ నటుడు స్పెషల్ జ్యూరీ చైతూ జొన్నలగడ్డ (రాజు వెడ్స్ రాంబాయి)
ఉత్తమ నటి స్పెషల్ జ్యూరీ అనంతిక (8 వసంతాలు)
స్పెషల్ జ్యూరీ హీరో రోషన్ (ఛాంపియన్)
ఉత్తమ పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ప్రభు

తదితరులందరికీ పేరుపేరునా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు

ఇట్లు
అధ్యక్షులు
బత్తుల జెవి ప్రసాద్‌రావు,
జనరల్ సెక్రటరీ
సురేష్ కొండేటి
ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్.

సరస్వతి సినిమా చేసినందుకు చాలా సంతోషంగా ఉంది: వరలక్ష్మి శరత్ కుమార్

వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదలై అద్భుతమైన రెస్పాన్స్ తో ఘన విజయాన్ని సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు. థాంక్యూ మీట్లో హీరోయిన్ &డైరెక్టర్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను నిన్న చాలా థియేటర్స్ కి వెళ్లాను. ప్రతి సీన్ కి ప్రతి డైలాగ్స్ చప్పట్లు కొడుతున్నారు. క్లైమాక్స్ చూసి చాలా సర్ప్రైజ్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. అందరూ కూడా అద్భుతమైన రివ్యూస్ ఇచ్చారు. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా ఇప్పటివరకు ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికి థాంక్యూ. ఇది కేవలం విమెన్ సెంట్రిక్ సినిమా కాదు. ఇది ఒక మంచి థ్రిల్లర్. యాక్షన్ , ఎమోషన్ లవ్ అని ఉన్నాయి. తప్పకుండా ఒకసారి వెళ్లి సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. ఈ సినిమా చూసి అందరూ కూడా చాలా మంచి మెసేజులు పెట్టారు. మీ ప్రేమకి ధన్యవాదాలు. తప్పకుండా చూడాల్సిన సినిమా ఇది. ఎంత ఎక్కువ మంది చూస్తే అంత సంతోషం. అందరికీ ధన్యవాదాలు. పూజా శరత్ కుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సరస్వతి సినిమా థియేటర్స్ లో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతుంది. మీ అందరి థాంక్యూ సో మచ్. సినిమా వైరల్ గా మారడానికి మీరు ఎంతో ప్రోత్సాహాన్ని అందించారు. ఇప్పటివరకు సినిమా చూసిన ఆడియన్స్ అందరు కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు.

ది గర్ల్ ఫ్రెండ్" చిత్రానికి ఉత్తమ నటిగా రశ్మిక

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న తన కెరీర్ లో మరో ఘనతను దక్కించుకుంది. ఈ రోజు ప్రకటించిన గద్దర్ అవార్డ్స్ లో "ది గర్ల్ ఫ్రెండ్" చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డ్ గెల్చుకుంది. ప్రేమికుడి షరతులన్నీ పక్కనపెట్టి తనదైన స్వేచ్ఛను కోరుకునే యువతిగా రశ్మిక నటన ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో దీక్షిత్ శెట్టి హీరోగా నటించారు. బాక్సాఫీస్ వద్ద "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా మంచి వసూళ్లను సాధించింది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించారు. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందించారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహించారు.

'వదలా' ఇంట్రెస్టింగ్ ఫస్ట్ లుక్

వెర్సటైల్ స్టార్ జగపతి బాబు ప్రధాన పాత్రలో ఆకెళ్ల వి కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లర్ 'వదలా'. S V C L L P నారాయణ దాస్ నారంగ్ ఆశీస్సులుతో చరిత చిత్ర బ్యానర్ పై కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. ఫస్ట్ లుక్ లో జగపతిబాబు ప్రెజెన్స్ పోస్టర్‌కి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఇంటెన్స్ లుక్, కళ్లద్దాల వెనుక కనిపించే కూల్ కాన్ఫిడెన్స్ పాత్రలోని పవర్‌ను సూచిస్తున్నాయి. బ్యాక్ డ్రాప్ లో నీలం -ఎరుపు రంగుల మధ్య విభజించిన అమ్మాయి ముఖం వెనుక ఒక పెద్ద మిస్టరీ దాగి ఉందనే ఫీలింగ్‌ను ఇస్తోంది. మొత్తానికి ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.



గద్దర్ అవార్డ్స్ లో సత్తా చాటిన "రాజు వెడ్స్ రాంబాయి"

కట్ట రూరల్ బ్లాక్ బస్టర్ మూవీగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంది "రాజు వెడ్స్ రాంబాయి". ఈ సినిమా థియేట్రికల్ గా, ఓటీటీలోనూ సూపర్ హిట్ అందుకుంది. ఇప్పుడు గద్దర్ అవార్డ్స్ లోనూ సత్తాచాటింది. ఈ రోజు ప్రకటించిన గద్దర్ అవార్డ్స్ లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ గాయకుడు, స్పెషల్ జ్యూరీ..ఇలా నాలుగు ప్రధాన కేటగిరీల్లో ఈ సినిమా అవార్డ్స్ గెల్చుకుంది. ఉత్తమ దర్శకుడిగా సాయిలు కంపాటి, ఉత్తమ గాయకుడిగా అనురాగ్ కులకర్ణి, స్పెషల్ జ్యూరీగా చైతన్య జొన్నలగడ్డ గద్దర్ అవార్డ్స్ స్వీకరించనున్నారు. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా. నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చారు

లిటిల్ హార్ట్స్" కి బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ అవార్డ్ గెల్చుకున్న సాయి మార్తండ్

మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా కొత్త దర్శకుడు సాయి మార్తండ్ "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని రూపొందించారు. ఈ సినిమా థియేట్రికల్ గా, ఓటీటీలోనూ మంచి విజయాన్ని సాధించింది. ఈ చిత్రానికి ప్రేక్షకుల రివార్డ్స్ తో పాటు అవార్డ్స్ కూడా దక్కుతున్నాయి. తాజాగా ప్రకటించిన గద్దర్ అవార్డ్స్ లో లిటిల్ హార్ట్స్ సినిమాకు బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ గా సాయి మార్తండ్ అవార్డ్ గెల్చుకున్నారు. చదువుల్లో వెనకబడిన ఓ జంట మధ్య సాగిన ప్రేమ కథను ఆద్యంతం ఎంటర్ టైనింగ్ గా తెరకెక్కించి తన ప్రతిభను చాటుకున్నారు దర్శకుడు సాయి మార్తండ్. లిటిల్ హార్ట్స్ సినిమాకు ఆదిత్య హాసన్ నిర్మాతగా వ్యవహరించారు. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్స్ బన్నీ వాస్ తన జీవీ వర్క్స్, వంశీ నందిపాటి తన వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై వరల్డ్ వైడ్ గ్రాండ్ గా థియేట్రికల్ గా రిలీజ్ చేశారు.